

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 21 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 5


### ప్రజల సంక్షేమ,అభివృద్ధికోసం

# అహర్నిశలు శ్రమిస్తా...



- అంబరు పేట మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

**మధిర, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు కావాల్సిన వైద్యం,రహదారులు,విద్యుత్, మంచినీరు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి

మిగతా 2 లో...



# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు... మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి
- ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి నియామక ప్రతాలను అందజేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** విధుల పట్ల నిబద్ధతతో ఉంటూ, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నియమాక ప్రతాలను అందజేశారు.ముందుగా జిల్లా రెవెన్యూ శాఖలో విధులను నిర్వహిస్తున్న 15 మంది నాలుగో తరగతి, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించిన సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది విషయ పరిజ్ఞానాన్ని, విధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, డ్రాఫ్టింగ్,కంప్యూటర్ వినియోగంపై పట్టు సాధించాలని సూచించారు. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరుచుకొని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకమైన సేవలు

మిగతా 2 లో...



# మాతృభాష వికాసంతోనే మానవ మనుగడ సాధ్యం...

## ఎమ్మెల్యే రాగమయి

- వేమన శతకానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం
- టాలెంట్ స్కూల్ విద్యార్థుల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన

**సత్తుపల్లి, ఫిబ్రవరి20 (ప్రజాజ్యోతి ):** మనిషి ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నప్పటికీ తన మాతృభాషలోనే మాట్లాడుతు,తన మనుగడ కొనసాగిస్తున్నాడని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సత్తుపల్లిలో టాలెంట్ స్కూల్ విద్యార్థులతో నిర్వహించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా వేమన శతకంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విశ్వవ్యాప్త ప్రాచుర్యం పొందాయని అన్నారు.విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నప్పటికీ మాతృభాష వికాసానికి టాలెంట్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి ఎంతో విలువైన దని అన్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా

మిగతా 2 లో...

# సత్తుపల్లిని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాను... రెహానా బేగం

- బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్
- ఎమ్మెల్యే,పెద్దలు ఆశీస్సులతో ప్రజలకు మంచి పరిపాలన అందిస్తా



**సత్తుపల్లి ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి)** ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన 20వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత,మున్సిపల్ చైర్పర్సన్ గా మహమ్మద్ కమల్ పాషా సతీమణి రెహానా బేగం కౌన్సిలర్లంతా ఆమెను చైర్పర్సన్ గా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 02:30 నిమిషాలకు ఆమె చైర్పర్సన్ బాధ్యతలను, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మిగతా 2 లో...

### వైరా మున్సిపాలిటీని అభివృద్ధిలో

# అగ్రభాగాన నిలుపుతా...

## - చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

- అవినీతి రహిత పాలన అందిస్తాం - ఉప చైర్మన్ కట్ల సంతోష్



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీలో కొలువుదీరిన ప్రజా ప్రతినిధులు శుక్రవారం విధి నిర్వహణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించి అత్యధిక కౌన్సిలర్లను అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన

మిగతా 2 లో...

# మాతృభాష వికాసంతోనే మానవ మనుగడ సాధ్యం...





(మొదటి పేజీ తరువాయి...)

ఆశా స్వచ్ఛంద సంస్థ, గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్, జేవీఆర్ డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. టాలెంట్ స్కూల్ విద్యార్థులు 250మంది వేమన శతకం లోని 100 పద్యాలు కంఠస్థం చేసి,సామూహిక పద్య గళార్చన చేసి పాఠశాల స్థాయిలో తొలి రికార్డు సాధించారు.అనంతరం టాలెంట్ స్కూలులో రెండవ తరగతి చదువుతున్న మాన్విత,జాన్విక,స్నేహసాయి,శ్రీరిశ్వంత్,ఆస్పియా ఐదుగురు విద్యార్థులు వేమన శతకం పై అష్టావధానం చేసి,రెండవ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సాధించారు. పృచ్ఛకులుగా జేవియర్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు, ఏ.యస్.ప్రకాశరావు,డి.కృష్ణయ్య, మల్లికార్జున రావు, మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు, సరోజిని, రమాదేవి,శ్రీనివాసరెడ్డి వ్యవహరించగా సమన్వయ కర్తలుగా గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులుగా రామకృష్ణ, మధుసూదనరాజు వ్యవహరించారు.రెండు రికార్డులు కార్యక్రమాల ప్రదర్శన అనంతరం పులి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డులను ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యానికి,విద్యార్థులకు అంద చేసారు. ప్రత్యేక ప్రశంసాపత్రాలను 3వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించి విద్యార్థులకు ఉచితంగా అందచేసిన ఆశా సంస్థ తరపున ఎమ్మెల్యే రాగమయికి,గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ బాధ్యులు రామకృష్ణ,మధుసూదనరాజు లకు అందచేసారు. స్కూలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానాబేగం కమల్ పాషా,వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు,ఏడవ వార్డు కౌన్సిలర్ నసీమా బేగం,సత్తుపల్లి మండల విద్యాధికారి రాజేశ్వరరావు,రామిశెట్టి శ్రీనివాసరావు,పసుపులేటి నాగేశ్వరరావు,టాలెంట్ స్కూల్ యాజమాన్యం పులి శ్రీనివాసరావు,అరుణ లతో పాటు ఉపాధ్యాయులు శంకర్, విజయలక్ష్మి ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమ,అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తా

(మొదటి పేజీ తరువాయి...)

మధిర పట్టణాన్ని ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.గత రెండేళ్లగా అంబారుపేట ప్రజలు మంచినీళ్లు అందక ఇబ్బందులు పడుతున్నారని,దీనికి కారణం రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు మిషన్ భగీరథ పైప్ లైన్ కొట్టుకుపోయిందని అప్పటి నుంచి అంబారుపేటకు మంచినీళ్ల రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంచినీటి సమస్యలను పరిష్కరించాలని 3వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన చైర్మన్ సుజాత,అంబారుపేటకి మంచినీళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, మధిర పట్టణ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.

# వైరా మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతా...

(మొదటి పేజీ తరువాయి...)

డాక్టర్ కాపా చంద్రకళని, వైస్ చైర్మన్ కట్ల సంతోషిని, ఎన్నికైన 20 మంది కౌన్సిలర్లను అభినందించారు. మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత రణధీనని, ప్రభుత్వం ద్వారా అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ప్రాంత వసి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆశీస్సులతో నిధుల వరద పారిస్తానన్నారు. ప్రతి సమస్యను దగ్గరుండి, పురపాలక వర్గాన్ని అధికారులను సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ, పట్టణాన్ని సుందరీకరణ చేస్తానని అన్నారు. అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేయనున్నట్లు చెప్పారు. 100కోట్ల నిధులతో శ్రీరామ్ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకి తరలించిన విషయాన్ని గుర్తు చేశారు అనేక అభివృద్ధి విషయాలను వివరిస్తూ రాబోవు కాలంలో మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. వైరా మొదటి మహిళా చైర్పర్సన్ కాపా చంద్రకళ మాట్లాడుతూ, మున్సిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. పార్టీలకు అతీతంగా అన్ని వార్డులు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. తన మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇచ్చి, చైర్ పర్సన్ గా నియమించినందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా డిసిసి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉప చైర్ పర్సన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ తమ అధికారంలో ఉన్న ఐదేళ్లు అవినీతి రహిత పాలనందిస్తామని అన్నారు. నిజాయితీగా పరిపాలన కొనసాగించి వైరా మోడ్రన్ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. నీతివంతమైన పాలనందించి మళ్లీ ప్రజల







ముందుకు వస్తామన్నారు. చైర్ పర్సన్ మేడంకి, తనకు దేవుడిచ్చిన ఆస్తులు ఉన్నాయని అవినీతి చేయాల్సిన దౌర్భాగ్యం తమకు లేదని అన్నారు. భిన్నమైన పాలనందిస్తామన్నారు. అందుకు ఎమ్మెల్యే సహకారం అధికారుల సహకారం కావాలని కోరారు. అంతకు ముందు మాట్లాడిన మాజీ, తాజా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పాలన విధానాలను వివరించారు. ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తామని తెలిపారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవాలను దుర్గాప్రసాద్ సభలో పంచుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ పురపాలక, స్థానిక సంస్థల చట్టాల గురించి వివరించారు. సభకి ఏదునూరి సీతారాములు అధ్యక్షత వహించారు. గెలుపొందిన కౌన్సిలర్లు ఒక్కొక్కరుగా తమను తాము పరిచయం చేసుకుంటూ, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, నిమ్మతోట శ్రావణి ముల్లపాటి విజయలక్ష్మి ధరావత్ వెంకటేశ్వరరావు రాచపంటి బలరాం బత్తుల సుమతి గోరంట్ల శ్రీదేవి చింతనపు సులోచన వుంద్రు వరలక్ష్మి తిరుపతి శివకుమారి దొంతబోయిన వెంకటేశ్వర్లు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన మూడో వార్డు కౌన్సిలర్ బోర్ర ఉమాదేవి, ఏడో వార్డు కౌన్సిలర్ పనితి సైదులు గైరాజరయ్యారు. సేలం నర్సిరెడ్డి చెరుకూరి చలపతి మిట్టపల్లి రాఘవరావు దాసరి దానియేలు సూరంపల్లి రామారావు వడ్డే సత్యనారాయణ పొదిల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిని ఉత్తమ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతాను...

(మొదటి పేజీ తరువాయి...)

సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ముస్లిం మతి పెద్దలను పిలిపించుకొని వారితోటి ప్రార్థన జరిపించి, పెద్దల ఆశీస్సులతో, అందరి కౌన్సిలర్స్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు ఇష్టపడి గెలిపించుకున్నారు కాబట్టి, ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, పెద్దలు రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందితో చక్కగా నడుచుకుంటూ, అభివృద్ధి పదం వైపు మున్సిపాలిటీ తీర్చిదిద్దుతానని, సమస్యలు లేని ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధిలో ముందు ఉంచుతానని, నమ్ముకున్న ప్రజలకు ఇంకా నమ్మకం కుదిరే విధంగా, ప్రతి ఒక్కరికి





న్యాయం గా ప్రజా పాలన అందించి, సమస్యలు ఉంటే పెద్దల దృష్టికి తీసుకెళ్లి, వారి సూచనలో, సలహాల మేరకు పాటిస్తానని అన్నారు. ఈ విధంగా బాధ్యతలు తీసుకోవడంతో పట్టణంలోని ప్రజలు, మత పెద్దలు, క్రైస్తవులు, కౌన్సిలర్లు, ముస్లిం అభిమానులు, భారీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వార్డ్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు చల్లగుళ్ళ నరసింహా రావు, గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, ముస్లిం అభిమానులు, కాంగ్రెస్ నాయకులు విరివిగా పాల్గొన్నారు.

# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజా సేవలో ముందుండాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా అభినందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కష్టానికి తగిన ప్రతిఫలం లభించినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది" అన్నారు. ఒకేసారి 15 మందికి పదోన్నతులు లభించడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కలెక్టరేట్ యూనిట్ సభ్యులు, పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలోనే పాలన.. కార్యకర్తలే మా బలం

- మంత్రి పొంగులేటి ఆశయాలకు అనుగుణంగా ఏదులాపురం అభివృద్ధి
- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత కార్యాలయాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి
- అట్టహాసంగా ప్రారంభోత్సవం
- తరలివచ్చిన శ్రేణులు





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** అధికారం అంటే గద్దె మీద కూర్చోవడం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమించడం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయి గణేష్ నగర్ (రోడ్డు నంబర్ 8) లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

**మంత్రి సంకల్పానికి తోడుగా..**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "ఈ కార్యాలయం కేవలం నాలుగు గోడల మధ్య నడిచేది కాదు.. ఇది ప్రజల కష్టాలను పంచుకునే వేదిక కావాలి. చైర్‌పర్సన్ అనిత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి" అని ఆయన దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సమస్యలను కూడా ఈ కార్యాలయం వేదికగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధిలో రాజీ పడం..**

మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

- మున్సిపల్ వైస్ చైర్మన్ కోన దని కుమార్





**మధిర ప్రజా జ్యోతి:** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమాన్ని మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా దని కుమార్ ప్రారంభించారు.అమ్మవారి సన్నిధిలో ప్రార్థనలు చేసి, అన్నప్రసాద వితరణకు శ్రీకారం చుట్టిన కోనా దని కుమార్ మాట్లాడుతూ అన్నదానం అన్నిటికంటే గొప్ప దానం.భక్తుల ఆకలి తీర్చడం అంటే అమ్మవారి సేవ చేయడమే అని, అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు.అన్నదాన కార్యక్రమానికి కొల్లా మురళీకృష్ణ సుప్రియ కుమారుడు కొల్లా కార్తికేయ అన్నప్రాసన సందర్భంగా కొల్ల ప్రసాద్ శైలజ,పల్లపోతు కోటయ్య ధర్మపత్ని లక్ష్మమ్మ తిధి సందర్భంగా కుమారుడు పల్లపోతు గోపాలకృష్ణమూర్తి ,ధర్మపత్ని లీలావతి కుమారుడు పల్లపోతు కిషోర్ ,ధర్మపత్ని మృదుల గారు,భువన్,పర్నిక ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమంనిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాద రావు,ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు,కోశాధికారి దాచేపల్లి రాము కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హెలిప్ కంపెనీలో మిస్ట్ కళాశాల విద్యార్థి ట్రైనీ డెవలపర్గా ఎంపిక



**సత్తుపల్లి ఫిబ్రవరి20(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి విభాగంలో బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యనభ్యసిస్తున్న బొంత.సాయికుమార్ హెలిప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ లో రూ..4లక్షల రూపాయల వార్షిక వేతనంతో ట్రైనీ డెవలపర్గా ఎంపిక అవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ అవకాశాన్ని పొందిన బొంత సాయి కుమార్ ను కళాశాల ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్ ,ఐ.క్యూ.ఎ.స్సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు, సిఎస్సి విభాగాధిపతి పి. మహేశ్వరరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి.రాఘవ రాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## ఉచిత ఫిజియోథెరపీ,రిహాబిలిటేషన్ శిబిరంను సద్వినియోగం చేసుకోండి

- గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న



**కారేపల్లి, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి :** మిషన్ వాక్ ఫౌండేషన్, మిషన్ వాక్ న్యూరో రిహాబ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 22 ఆదివారం నాడు ఉచితంగా ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ శిబిరం ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలం కొత్త తండాకు చెందిన న్యూరో రిహాబిలిటేషన్ నిపుణులు డాక్టర్ బాధావత్ రవి హైదరాబాద్ భారత దేశంలోని ఇతర ప్రదేశాలలో నీరో రిహాబిలేషన్ కేంద్రాలును నిర్వహిస్తున్నాడు. ఆయన ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ రవి 15 సంవత్సరాల ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, పూణే ,జైపూర్ ,ఢిల్లీ, గురుగ్రామ్, ముంబై వంటి నగరాల్లో ఫిజియోథెరపీ సెంటర్లను నడుపుతున్న అనుభవం ఉందని తెలిపారు.శారీరకంగా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరం ఏర్పాటుచేసినట్లు,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారు హైదరాబాద్ వెళ్లలేక ఫిజియోథెరపీ చేయించలేకపోతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొట్టమొదటిసారిగా రోబోతో రోగులకు చికిత్స నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మీ ఇంటి బిడ్డగా నా ఆడబిడ్డ సేవలందిస్తుంది

- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్
- అభివృద్ధిలో 31 డివిజన్ ను అగ్రగామిలో నిలుపుత కౌన్సిలర్ శ్రీజ..

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మీ ఇంటి బిడ్డగా నా ఆడబిడ్డ సేవలు అందిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని, 30 డివిజన్లోని శ్రీ సాయి బృందావనం కాలనీలో అభినందన సభను నిర్వహించారు. కౌన్సిలర్ గా ఎన్నికైన 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, 30వ వార్డు కౌన్సిలర్ దండి శ్రీ జాను పూలమాలలు వేసి , సెలవులతో సత్కరించారు. అలాగే ఆ కాలనీవాసైనా భగత్ వీడు తండా సర్పంచ్ భూక్య వసంత లక్ష్మి దంపతులకు సన్మానం చేశారు. తొలుత కాలనీ వాసులు మౌలిక వసతులతో పాటు పలు సమస్యలను పరిష్కారం చేయాలని కౌన్సిలర్ శ్రీజ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ... ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకైనా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ జాను గెలిపించటం అభినందనీయంగా కొనియాడారు. ఏ ఆశలు ఆకాంక్షల కోసమై ఇచ్చిన ప్రజల ఆశీర్వాదాన్ని నిలబెట్టుకుంటామన్నారు. పిలిస్తే పలికే గొంతుకల ఈ వార్డు ప్రజల కష్టసుఖాలలో ప్రాంత అభివృద్ధిలో శ్రీజ అలుపెరగని కృషి చేస్తుందన్నారు. అనంతరం విజయ సూచిక కు అభినందనీయంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, కాలనీవాసులు గుడివాడ శ్రీను, సురభి సాయి, సాంబశివరావు, ఆంగోతి శ్రీను పాల్గొన్నారు.

**అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా...** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 31 డివిజన్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని కౌన్సిలర్ దండి శ్రీజ అన్నారు. తన గెలుపులో ప్రత్యక్షంగా పరోక్షంగా కృషి చేసిన వారితో పాటు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపింది. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా తన పని విధానం ఉంటుందన్నారు. మున్సిపాలిటీ నుంచి నిధులు తీసుకువచ్చి, డివిజన్ రూపు రేఖలు మారుస్తానన్నారు.



## యూరియా ను పాత పద్ధతిలోనే పంపిణీ చేయాలి

- వ్యవసాయ డైరెక్టర్ ను కోరిన టీజేఎస్ నాయకులు




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:**యూరియా పంపిణీ ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ని టీజెఎస్ నాయకులు కోరారు. శుక్రవారం తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బీ.రాజేందరా నాయక్ లు హైద్రాబాద్ లోని డైరెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడారు... ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా పంపిణీ యాఫ్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాఫ్ ను తొలిగించి పాత పద్ధతిలో ఆధార్ కార్డు, పహాని ద్వారా యూరియా ను అందించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాఫ్ విధానం ను ఎత్తివేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తమ విన్నపం పై సంచాలకులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## సొంతింటి కల నెరవేరింది

- ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఓబుల ఉమా నాగిరెడ్డి దంపతులు



**మధిర ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మధిర మండలం వంగవీటి గ్రామంలో ఓబుల ఉమా నాగిరెడ్డి దంపతుల కు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు పట్టా అందజేయుగా వారు అట్టి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి ఈరోజు గృహప్రవేశం కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి వంగవీటి గ్రామ సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్ వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలోమండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్ణాటీ రామారావు నిడమానూరు వంశీకృష్ణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గుడేటి బాబు శీలం శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీటీసీ బొగ్గుల జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ సంపసాల రామకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల శ్రీనివాసరెడ్డి దర్శి కిరణ్ కోటా డేవిడ్ పతేపురపు సంఘయ్య మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రైతులకు సొసైటీల ద్వారా నోటీసులు ఇవ్వటం సిగ్గుచేటు అని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..ఎన్నికల సమయంలో రూ.2 లక్షల రుణాలు మాఫీ చేస్తామని మాట ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. రుణాలు చెల్లించాలని ప్రభుత్వం రైతులకు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి లోపు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తామని రైతులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. సహకార సంఘాల అధికారులు రైతుల ఇళ్ల వద్దకు వచ్చి బలవంతంగా రుణాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, కందరబోయిన గోపి, రామచారీ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవ వేడుకలో పాల్గొన్న మట్టా





**కల్లూరు, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

కల్లూరు మండల కేంద్రం లింగాల గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ నిర్మాణం పూర్తి కావడంతో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సహ ప్రముఖులు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపాలిటీ చైర్మెన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మరియు గృహ లబ్ధిదారు మునిగంటి లీలావతి శ్రీనివాసుల తో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం ప్రారంభించారు. నూతన గృహ లోనికి ప్రవేశిస్తున్న లబ్ధిదారులు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను గృహ ఆడపడుచు మాదిరి ఘనంగా చీర సారతో సత్కరించారు. ప్రజా పాలనలో గృహాన్ని కల్పించడంలో కృషి చేసినందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి మంగపతి స్వగృహంలో అల్పాహార విందులో కార్యకర్తలు నాయకులు సహా పాల్గొన్నారు. ఈ గృహప్రవేశ వేడుకలో కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో డి. చంద్రశేఖర్, సెక్రటరీ చంద్రశేఖర్, జిపిఓ, సిబ్బంది మరియు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, నూతన కౌన్సిలర్లు బీరవల్లి మాధవ్, ఉబ్బన రాంబాబు, కిష్టంశెట్టి ఏడుకొండలు, ఖమ్మం పాటి రాధా వీరస్వామి, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, యాస నాగమణి శ్రీకాంత్, కల్లూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కినేని కృష్ణ, లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి మంగపతి, ఏవురి సాంబశివరావు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, మద్దినేని లోకేష్, పోట్రు అర్జున్ రావు, పిచ్చిరెడ్డి, గోపాలరావు, మునిగంటి బాబు, నరసింహారావు, బీరవల్లి దిద్యాలు, మేకల దేవదాసు, కాంతా రావు, వేము నరసింహారావు, కాటేపల్లి కిరణ్, నోటికి కృష్ణారెడ్డి, బైర్ల కాంతా రావు, ఉబ్బన కరుణాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స వెరిఫికేషన్:ఎంఈఓ



**కారేపల్లి, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి:** పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి ఇంటర్నల్ మార్క్స వెరిఫికేషన్ ప్రారంభమైందని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ తెలిపారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో శుక్రవారం అయన మాట్లాడుతూసింగరేణి మండలం లో గల గవర్నమెంట్ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స వెరిఫికేషన్ కొరకు రెండు టీంలను నియమించారన్నారు. తేజావత్ శారద జడ్పీహెచ్ఎస్ కోమట్ల గూడెం ఎం వేణుమాధవరావు లు జడ్పీహెచ్ఎస్ బాజు మల్లాయిగూడెం ఈ రెండు టీములు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క నోట్ పుస్తకాలను పరిశీలించి మార్కులను ఇంటర్నల్ మార్కులు గా ధ్రువీకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం శనివారం కూడా కొన్ని పాఠశాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు ఎయిడ్స్ అవగాహన కలిగి ఉండాలి : ఆశమిత్ర లంకా కొండయ్య



**మధిర ప్రజా జ్యోతి:** మధిర పట్టణం లో గత 5 రోజుల నుండి నడుస్తున్న మధిర శివాలయం జాతరలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (నా కో )తరపున తెలంగాణ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ తరపున ఖ మ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ (జిల్లా ఎయిడ్స్ & లెప్రోసి ప్రోగ్రాం )అధికారి డాక్టర్ చం దు నాయక్ సూచనల మేరకు పీహెచ్ సీ దెందుకూరు నుండి ఆరోగ్య పరివేక్షకులు మధిర ఆశమిత్ర లంకా కొండయ్య స్వచ్ఛందంగా రాత్రిపూట శివరాత్రి జాతర కొచ్చిన యువతకు, ప్రజలకు సంపూర్ణ౦గా ఎయిడ్స్ పై అవగాహన పరచినారు.కొండయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టిపిడిస్తు న్న హెచ్ఐవి /ఎ యి డ్స్ మహా మ్మారి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో నిత్యం జన సమూహములో ఎయిడ్స్ పై వినూత్న రీతిలో అవగాహన పరు స్తు న్న కొండయ్య తిరునాళ్ళకు వచ్చిన ప్రజలకు తనదైన శైలిలో చిత్ర పటాలు కరపత్రాల ద్వారా సంపూర్ణముగా అవగాహన పరుస్తూ న్నట్లు వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంనకు పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు పారా మెడికల్ సిబ్బంది కొండయ్య కు సహకరిస్తున్నట్లు కొండయ్య వివరించారు. అదే విధంగా ఐ ఇసీ మెటీరియ ల్ ప్రచార సామాగ్రి, కరపత్రాలు ఫ్లెక్సీలు జిల్లా మాస్ మీడియా విభాగం ఆరో గ్య శాఖలో ఇది ఒక వింగ్ మధిర షేర్ ఎన్ జీ ఓ గోపాల్ రెడ్డి, కిండ్లీ స్వచ్ఛంద సంస్థ వి అనుషా కృష్ణారెడ్డి దంపతులు అందిస్తూన్నట్లు కొండ య్య తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖులు

**కారేపల్లి, ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతి:** మానవత్వానికి నిలువుటద్దంగా, కష్టాల్లో ఉన్న ఒక పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి స్థానిక నాయకులు ముందుకు వచ్చారు. సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల లింగం బంజరా గ్రామానికి చెందిన మెట్టల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ఆర్థిక భరోసానిచ్చే కార్యక్రమం శుక్రవారం ప్రముఖులు చేయూత కార్యక్రమం నిర్వహించారు.వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా బొక్కలతండా నివాసి ఉమ్మడి విశ్వనాథపల్లి మాజీ ఎంపీటీసీ అజ్మీరా నారాయణ స్వయంగా తన చేతుల మీదుగా ఐదు వేల రూపాయలు అదేవిధంగా, విశ్వనాథపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు నాయక్ మానవత్వంతో స్పందించి, మృతుడి కుటుంబానికి ఐదువేల ఐదు వందల నగదును అందించారు. మొత్తం పదివేల ఇదువండల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుమారునికి అందజేసి, వారికి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుసురవరపు విష్ణువర్ధన్ రెడ్డి,మాలోత్ బావు సింగ్, వాంకుడోత్ గన్య, బానోత్ హతిరంజర్నలిస్ట్ హాట్కార్ రాంబాబు నాయక్, కమర్ మల్లయ్య, ఎస్కే సొందు, కాంచన వెంకన్న, గోవర్ధన్ తదితర కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి భవిష్యత్తులో కూడా మృతని కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.



# మలకపేట యశోదా హాస్పిటల్ లో అధునాతన వైద్య సదుపాయాలు

- అనుభవజ్ఞులైన నిపుణులతో అత్యవసర సేవలు అందుబాటులోకి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతానికి చెందిన 33సంవత్సరాల శ్రీమతి మరముల్ల ప్రియాంక భర్త రాంబాబు 12.06.2025 న వాంతులు , విరేచనాలు వంటి లక్షణాలతో కండర బలహీనత వల్ల మలకపేటలో యశోదా హాస్పిటల్ లో చేరారని వెంటనే సమగ్ర రక్తపరీక్షలు , బయోకెమికల్ మూల్యాంకనం, బహుళ విభాగాల వైద్యుల పరిశీలన అనంతరం మొదట బయట హైపికలేమియా గా గుర్తించి అధునాతన చికిత్స కోసం అడ్మిట్ అయ్యారని పేర్కొన్నారు.ఆసుపత్రిలో చేరిన సమయంలో తీవ్రమైన పోటాషియం లోపం మరియు శారీరక అస్థిరత గమనించబడిందని అన్నారు . తీవ్రమైన ఎలక్ట్రోలైట్ అసమతుల్యతలు మరియు ఆటోఇమ్యూన్ సంబంధిత మెటబాలిక్ వ్యాధులు సకాలంలో చికిత్స చేయకవిత ప్రాణాపాయ స్థితులకు దారితీసే అవకాశం ఉంటుంది . ముఖ్యంగా హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ వంటి వ్యాధులు మూత్రపిండ సమస్యలు మరియు ఆటోఇమ్యూన్ రుగ్మతలతో కలిసివస్తే నరాల వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చు .ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముందస్తు గుర్తింపు , సమగ్ర వైద్య మూల్యాంకనం మరియు బహుళ విభాగాల సమన్వయంతో కూడిన చికిత్స అత్యంత అవసరమన్నారు .హైపోకలేమిక్ పీరియాడిక్ పెరాలిసిస్ మెరుగుదలలో ప్రైమరీ షోన్స్ సింగ్రోమ్ , డిస్టల్ రీనల్ ట్యూబ్యులర్ అసిడోసిస్ , సెంట్రల్ ఫౌంటైన్ మైలినోలిసిస్ , కొత్తగా ప్రారంభమైన సిక్స్ హైపర్కలేమియా సరిచేయబడింది . రోగిని అత్యంత జాగ్రత్తతో పర్యవేక్షించే విభాగంలో ఉంచి , నియంత్రిత విధానంలో విటాషియం స్థాయిలను సరిచేయడం , ఎలక్ట్రొలైట్ సమతుల్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ , ఆకస్మిక మార్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాము . చికిత్సలో భాగంగా తీవ్రమైన హైపోకలేమియా నియంత్రితంగా సరిచేయడం , సీల్డ్స నియంత్రణకు యాంటీ ఎపిలెప్టిక్ మందులు , రీనల్ ట్యూబ్యులర్ ఆసిడోసిస్ కు తగిన చికిత్స ప్రైమరీ షోన్స్ సింగ్రోమ్కు ఇమ్యూనోథెరపీ ,చికిత్స సమయంలో వచ్చిన హైపర్కలేమియాను వెంటనే గుర్తించి సరిచేయడం ,న్యూరాలజీ ,నెఫ్రాలజీ ,రుమటాలజీ , క్రిటికల్ కేర్ ,జనరల్ మెడిసిన్ తదితర విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించము .క్రమంగా రోగిలో కండర బలం మెరుగుపడి ,ఏటాషియం స్థాయిలు స్థిరపడ్డాయి . హైపోకలేమిక్ పీరియాడిక్ ప్యారాలిసిస్ ప్రాణాపాయ స్థితికి దారితీసి వ్యాధి . తీవ్ర పొటాషియం లోపం వల్ల అకస్మాత్తుగా కండర బలహీనత, శ్వాస సమస్యలు రావచ్చు . ముఖ్యంగా ఆటోఇమ్యూన్, మూత్రపిండ సంబంధిత కారణాలను గుర్తించడం అత్యంత కీలకం .సకాలంలో ఎలక్ట్రోలైట్ సరిచేయడం, బహుళ విభాగాల సమన్వయం ఈ కేసులో కీలక పాత్ర పోషించాయి అని అన్నారు . ఫలితంగా ఆసుపత్రి చికిత్స సమయంలో రోగి స్థిరంగా కోలుకుని , కండర బలం మెరుగుపడి , ఎలక్ట్రోలైట్ స్థాయిలు సాధారణ స్థాయికి చేరి 18.06.2025న రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి , ఔషధాలు ,ఆహార నియమాలు మరియు క్రమమైన ఫాలోఅప్ సూచనలు ఇచ్చాము . ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలకపేట లో అందుబాటులో ఉన్న అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణులు మరియు 24 గంటల క్రిటికల్ కేర్ సేవల సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని అన్నారు .

# తెలంగాణను క్రీడల హబ్ గా మార్చే దిశగా ప్రభుత్వ చర్యలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీఎం కప్ – 2025–2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియ ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడ పోటీలను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన 230 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ 'సీఎం కప్–2026' రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి గుర్తింపు తీసుకురావాలనన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని, గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం కూడా ముఖ్యమని తెలిపారు. ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలని అన్నారు.యువత, విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, అదేవిదంగా గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం,గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ క్రీడాలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడా స్ఫూర్తితో పాల్గొని కష్టపడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి,ఆర్చరీ జిల్లా ప్రెసిడెంట్ సారంగపాణి,కార్యదర్శి పుట్టా శంకరయ్య, ఒలంపిక్ అసోసియేషన్ భాద్యులు క్రిష్టఫర్ బాబు, dr, వెంకటేశ్వర్లు, ఆఫీస్ మేనేజర్ ఉదయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రామారావు,ఆదర్శ్ కుమార్, రంజాన్, సైదేశ్, ముజాహీద్, నవీద్ పాషా డి ఎస్ ఏ కోచెస్, డి ఎస్ ఏ సిబ్బంది, అన్ని జిల్లాల కోచ్ లు, మేనేజర్లు, ఆర్చేరీ సెక్రటరీ లు ఇతర కోచెస్ ఆర్చరీ కోచ్ నరేష్,పాల్గొనగా, క్రీడాకారులకు మంచి వసతి తో పాటు భోజనాలు ఏర్పాటు చేసామని డి వై ఎస్ ఓ సునీల్ రెడ్డి తెలియ చేసారు.

# వ్యాధుల నివారణలో ముందస్తుగా గుర్తించడమే కీలకం

- జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందు నాయక్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఐ.డి.ఓ.సి. కాంప్లెక్స్ లోని ప్రేరణ సమావేశమందిరలో 20.02.2026, ఉదయం 10గంటలకు ఐ.సీ.ఎం.ఆర్. టీమ్, చెన్నె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్ననాన్–కమ్యూనికబుల్ డిసీజ్ ఇంటిగ్రేటెడ్ మేనేజ్ మెంట్ అండ్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందు నాయక్ పాల్గొని మాట్లాడారు. ఎన్ సి డి కేసులపై సరైన లైన్ లిస్ట్ నిర్వహణ మరియు ఎర్లీ డిటెక్షన్ అత్యంత అవసరమని తెలిపారు. ఇది మూడు సంవత్సరాల ప్రాజెక్ట్‌గా అమలవుతూ,క్వాలిటేటివ్ సర్వీసెస్ అందించడానికి ఎంతో ప్రభావవంతంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అమలులో ప్రతి ఆరోగ్య సిబ్బంది చురుకుగా పాల్గొని సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.క్రమబద్ధమైన,నాణ్యత, కేంద్రీకృత శిక్షణ ద్వారా ప్రధాన అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు,మధుమేహంను గుర్తించడానికి, నివారించడానికి,నిర్వహించడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతల సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి పెడుతుంది. ఇంటిగ్రేటెడ్ అప్రోచ్, నాణ్యత మెరుగుదల, ప్రామాణిక ప్రోటోకాల్‌ల ద్వారా రోగి సంరక్షణను మెరుగుపరచడం, ప్రమాద కారకాలను తగ్గించడం మరియు సేవల సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యాలుగా పెట్టుకోవాలని, మెడికల్ ఆఫీసర్లకు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు ,ఎ.ఎన్.ఎం.లకు, ఆశ కార్యకర్తలకు కూడా శిక్షణ అందిస్తామని, ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్.సి.డి. వ్యాధుల వల్ల అకాల మరణాలను మూడింట ఒక వంతు తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నామని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చందు నాయక్ తెలిపారు.కార్యక్రమంలో హెచ్.ఈ.ఈ.ఓ.రవికుమార్,ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్ (నాన్–మెడికల్) జి. అనసూయ, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ రోహిత్ జాంగ్రా,డాక్టర్ వాతీ మధురోదనన్,ప్రాజెక్ట్ సైంటిస్టు ఎల్.స్వాతి, క్వాలిటీ సూపర్వైజర్ డా.ఎం.ఎస్. నీతు పాల్గొన్నారు.




# మాదిరాజు అన్నం రాజు నివాసానికి మట్టా

- జగన్నాథ రావు పార్థివ దేహానికి నివాళులు



**కల్లూరు ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :**కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామం చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదిరాజు అన్నం రాజు తండ్రి అన్నం జగన్నాథ రావు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మట్టా రాగమయి దయానంద్ ఓదార్చారు. మాజీ సర్పంచ్ మాదిరాజు జగన్నాథ రావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి కన్నుమూశారు. ఈ సమాచారం అందుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు పట్టణ నాయకులు కార్యకర్తలతో కలసి అన్నం రాజు తండ్రి స్వగృహానికి చేరుకొని జగన్నాథ రావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అన్నం రాజు కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవబోయిన నాగమణి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వసుమర్తి చందర్రావు, కల్లూరు పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, ఎస్టీ సెల్ స్టేట్ కన్వీనర్ బుక్య శివకుమార్ నాయక్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్, వేము దినకర్, మేకల రవి, గ్రామ నాయకులు బాలశౌరి మచ్చ వెంకటేశ్వరరావు, అభిలాష్, నోటి కృష్ణారెడ్డి, ఇబ్రహీం, షేక్ సమీర్, అఫ్రోజ్, పొన్నూరు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశ పాల్గొన్న నాయకులు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని బుద్దారం గ్రామంలో నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చల కూరి నాగరాజు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికల నెరవేరుతుందని అన్నారు. పర్వతు కనకయ్య ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టిగుండ్ల విజయ్,లంజపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డను అభినందించిన బీసీ నాయకులు



**సత్తుపల్లి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్ లో భాగంగా16వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు ను బీసీ సంఘం నాయకులు శుక్రవారం అభినందించారు. ఆయనకు బొకే, పూలమాలతో, శాలువాలతో ఘన సత్కారం చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ రాజకీయ అనుభవం లేకపోయినా, గట్టి ఫైట్ ఇచ్చి, గెలిచావని వార్డు ప్రజలకు మరింత సేవలు చేసి,అభివృద్ధి పదంలో నడిపించాలని,వార్డు నుంచి ఎటువంటి సమస్య లేకుండా చూసే బాధ్యత నీపై ఉందని అన్నారు. బాధ్యతగా పనిచేస్తే గుర్తింపు ఆటోమేటిక్ గా వస్తుందని అన్నారు. సన్మానించిన వారిలో ఏలూరి రవి,నాగుల నాగేశ్వరరావు,బీరబ్బులు తన్నీరు జమలయ్య లు ఉన్నారు.